RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:57 SATURDAY,JULY 25,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :57 శనివారం, జూలై 25, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్, జులై 24: క్యూర్ పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా మిగతా2లో







## కేంద్ర మంత్రి రాజీనామా

### కేంద్ర సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ రాజీనామా చేశారు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం ఆమోదించినట్లు సమాచారం. రవ్‌నీత్ సింగ్ ఆహారశుద్ధి పరిశ్రమలు, రైల్వేశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాజ్యసభ ఎంపీగా పదవీకాలం పూర్తి కావడంతో రాజీనామా చేశారుపంజాబ్ బీజేపీ సీనియర్ నేత, కేంద్ర రైల్వే శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల ఆయన రాజ్యసభ సభ్యత్వం కూడా ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరగనున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేందుకే మిగతా2లో



## కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం..


- కోర్టు విచారణలను విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- అనుమతి లేకుండా వీడియోలను అప్‌లోడ్ చేయడంపై నిషేధం
- కోర్టులు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అన్న జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి

తెలంగాణ పత్రిక: కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. మిగతా2లో



## కాళేశ్వరంపై సమీక్ష.. నిపుణుల నివేదికలతోనే నిర్ణయం

తెలంగాణ పత్రిక: కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం భవిష్యత్ నిర్వహణపై కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖతో పాటు నేషనల్ మిగతా12లో



## అర్ధరాత్రి మోదీ వీడియో సందేశం

- పేపర్ లీక్‌లపై కఠిన చట్టానికి సిద్ధమైన కేంద్రం
- నేటి క్యాబినెట్ భేటీలో బిల్లుపై నిర్ణయం
- వేగవంత విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు ఆదేశం
- అర్ధరాత్రి ప్రత్యేక వీడియో సందేశం విడుదల చేసిన ప్రధాని

2

## కొమురవెల్లి భక్తులకు గుడ్‌న్యూస్..

### మల్లన్న దర్శనం ఇక మరింత సులభం..!




తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు శుభవార్త. కొమురవెల్లి పుణ్య క్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జూలై 26న అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు 2లో

## కేవలం 16 గంటల్లో బీభత్సం సృష్టించిన వాన..

### బొమ్మల్లా కొట్టుకుపోయిన కార్లు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: గుజరాత్‌లోని భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉంబర్‌గాం ప్రాంతంలో కేవలం 16 గంటల్లోనే 1,100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవడంతో వరదలు ముంచెత్తాయి. వాపిలో పార్కింగ్‌లో ఉన్న కార్లు నీటిలో మునిగిపోయిన దృశ్యాలు వైరల్‌గా 12లో

## విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..

- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపణ
- గాయపడిన విద్యార్థులను పరామర్శించిన రాహుల్
- సాహిల్ కంటికి తీవ్ర గాయమైందని వెల్లడి
- చూపుపై వైద్యులు సందేహం వ్యక్తం చేశారన్న నేత

2



## ఢిల్లీ నిరసనలకు పాకిస్తాన్ భారీ కుట్ర..

### భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను ఆసరాగా చేసుకుని, దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్తాన్ కేంద్రంగా జరుగుతున్న ఒక పెద్ద కుట్రను ఢిల్లీ పోలీసులు బహిర్గతం చేశారు. ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ ఆధారిత సోషల్ మీడియా హ్యాండిల్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయని ఢిల్లీ పోలీసులు హెచ్చరించారు.దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను ఆసరాగా చేసుకుని, దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్తాన్ కేంద్రంగా జరుగుతున్న ఒక పెద్ద కుట్రను ఢిల్లీ పోలీసులు బహిర్గతం చేశారు. ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ మిగతా12లో



## కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

### విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి

తెలంగాణ పత్రిక : ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భ ంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన మిగతా2లో



## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?


బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్

వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ

రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

తెలంగాణ పత్రిక :ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి మిగతా2లో

## మరోసారి ట్రంప్ టారిఫ్‌ల మోత..



- 60 దేశాలపై రెండంకెల టారిఫ్‌లు విధించిన ట్రంప్
- వెట్టిచాకిరీ ఉత్పత్తుల నిరోధక చట్టాలపై అమెరికా చర్యలు
- భారత్, ఈయూ ఉత్పత్తులపై 10 శాతం సుంకం
- చైనా, బ్రిటన్ వస్తువులపై 12.5 శాతం పన్ను

2

# ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు. 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుందన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం అవుతుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. భూమి వ్యయాన్ని(ల్యాండ్ కాస్ట్) పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి.. విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరపున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ రాజీనామా చేశారు..!

అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న పదవీకాలం జూన్‌లో ముగిసింది. రాజ్యసభ సభ్యత్వం లేకపోవడంతో ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వచ్చే ఏడాది జరగనున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బలమైన నాయకుడిగా బిట్టును ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలో ఉన్న పంజాబ్‌లో పార్టీ బలోపేతంపై ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా హిందువులు, సిక్కులు, దళితులు, ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ) ఓటర్లను ఆకర్షించే వ్యూహంపై ఆయన పనిచేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బీంత్ సింగ్ మనవడైన రవ్‌నీత్ సింగ్ బిట్టు గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్నారు. 2024లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. తర్వాత కాంగ్రెస్ నాయకుడు కేసీ వేణుగోపాల్ ఖాళీ చేసిన రాజస్థాన్ రాజ్యసభ స్థానానికి నామినేట్ కావడంతో కేంద్ర మంత్రివర్గ ంలో చోటు దక్కింది. ఇటీవల పంజాబ్‌కు సంబంధించిన పలు సున్నిత అంశాలపై బిట్టు తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేశారు. ముఖ్యంగా నటుడు దిల్జిత్ దోసాంజ్ నటించిన 'సట్లజ్' చిత్రాన్ని విమర్శిస్తూ, అది సమాజంలో ఉద్రిక్తతలు పెంచే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కూడా పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర జనాభాలో సిక్కులు సుమారు 58 శాతం, హిందువులు 39 శాతం ఉండగా, దళితులు దాదాపు 32 శాతం, ఓబీసీలు సుమారు 16 శాతం ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. ఈ ప్రధాన సామాజిక వర్గాలన్నింటినీ ఆకర్షించే వ్యూహంతో బీజేపీ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు కార్యకలాపాల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని సీసాలో నుంచి బయటకు వచ్చిన భూతంతో పోల్చిన ధర్మాసనం, సంబంధిత కోర్టుల ముందస్తు అనుమతి లేకుండా వాటిని పోస్ట్ చేయడం, ఎడిట్ చేయడం లేదా రీ-పోస్ట్ చేయడంపై మధ్యంతర స్టే విధిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది.
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపింది. సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ లేదా ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ ముందస్తు అనుమతి లేకుండా విచారణల వీడియోలను ఎక్స్‌ట్రాక్ట్ చేయడం, మార్పులు చేయడం, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం లేదా వాటి ద్వారా ఆదాయం పొందడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేసింది. అయితే ఈ ఉత్తర్వులు సాధారణ వార్తా కవరేజ్ లేదా జర్నలిజం రిపోర్టింగ్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపవని, ఇవి భావవ్యక్తీకరణ స్వేచ్ఛను అడ్డుకునే ఉత్తర్వులు కాదని ధర్మాసనం తెలిపింది. విచారణ క్లిప్‌లు వైరల్ కావడంపై వివరణ ఇవ్వాలని మెటా, ఎక్స్ సహా పలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.ఐవిచారణ సందర్భంగా జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి మాట్లాడుతూ... కోర్టులు 24 గంటల ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అని స్పష్టం చేశారు. వర్చువల్ లింక్‌లు దుర్వినియోగం కాకుండా పరిమిత యాక్సెస్ మాత్రమే ఉండాలని అభిప్రాయపడ్డారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ... ఏఐ టూల్స్ ఉపయోగించి న్యాయమూర్తులు లేదా లాయర్ల మాటలను మార్చి మార్ఫింగ్ చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకే తొలి ప్రాధాన్యం.. అర్ధరాత్రి మోదీ వీడియో సందేశం

దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఈ అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుపై శుక్రవారం జరిగే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆమోదం పొందిన వెంటనే ఈ బిల్లును అతి త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టంగా మారుస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి వెల్లువెత్తుతున్న ఆందోళనల నేపథ్యంలో ప్రధాని గురువారం అర్ధరాత్రి దాటాక ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేవలం 12 గంటల వ్యవధిలోనే ఈ సున్నితమైన అంశంపై ఆయన రెండుసార్లు ప్రకటనలు చేయడం గమనార్హం. పేపర్ లీకేజీలు అనేవి సాధారణమైన పొరపాట్లు కావని, అవి లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీసే ద్రోహమని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేరాలకు పాల్పడిన ప్రధాన నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపించామని, విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు వివరించారు. విద్యార్థులు తమ అమూల్యమైన విద్యా సంవత్సరాన్ని నష్టపోకూడదనే ఉద్దేశంతోనే తక్షణమే ప్రత్యామ్నాయంగా తిరిగి పరీక్షలు నిర్వహించామని, అయితే అంతటితో తమ బాధ్యత పూర్తయినట్లు భావించడం లేదని స్పష్టం చేశారు. గత రెండున్నర నెలలుగా ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని కఠిన చర్యలు ఉంటాయని మోదీ హామీ ఇచ్చారు. నేడు జరగబోయే క్యాబినెట్ భేటీలో ముసాయిదా బిల్లుపై క్షుణ్ణంగా చర్చించి, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా సమగ్ర చట్టాన్ని తెస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఇందులో ఎలాంటి ఉపేక్ష లేదని ఆ సందేశంలో ప్రధాని స్పష్టం చేశారు.

# విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..

నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై ఆందోళన చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై భద్రతా బలగాలు పెల్లెట్ గన్స్ ఉపయోగించాయని, దీంతో కొందరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. 19 ఏళ్ల విద్యార్థి ఒకరి కంటికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ తెలిపిన వివరాల ప్రకారం.. సాహిల్ అనే 19 ఏళ్ల విద్యార్థి జాతీయ జెండా పట్టుకుని శాంతియుతంగా నిరసనలో పాల్గొన్నాడు. అతనికి పెల్లెట్ తగిలి ఒక కన్ను తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం అతనికి చూపు తిరిగి వస్తుందా లేదా అన్న విషయంపై వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉందని రాహుల్ తెలిపారు. విద్యార్థులు న్యాయం కోరితే వారిపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం తీవ్ర ఆందోళనకరమని విమర్శించారు. జులై 20న జరిగిన సీజేపీ 'సంసద్ చలో' నిరసన సందర్భంగా పలువురు విద్యార్థులకు పెల్లెట్ గాయాలు అయ్యాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడిన వారి వాంగ్మూలాలు, వైద్య రికార్డులను ఉటంకిస్తూ ఈ ఆరోపణలు వెలువడ్డాయి. అయితే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు, అధికారిక ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఇప్పటికే ఖండించాయి.

**పెల్లెట్ గన్స్ అంటే ఏంటి?**

చిన్న లోహపు గుండ్లు (పెల్లెట్లు) లేదా రబ్బర్ పెల్లెట్లను అధిక వేగంతో పేల్చే ఆయుధాలే పెల్లెట్ గన్స్. గుంపులను చెదరగొట్టడం, అల్లర్లను అదుపు చేయడం వంటి పరిస్థితుల్లో వీటిని 'తక్కువ ప్రాణాంతక' ఆయుధాలుగా భద్రతా బలగాలు ఉపయోగిస్తాయి. అయితే ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావు. పెల్లెట్లు కళ్లకు, ముఖానికి లేదా శరీరంలోని కీలక భాగాలకు తగిలితే శాశ్వత అంధత్వం, తీవ్రమైన గాయాలు, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. అందుకే పెల్లెట్ గన్స్ వినియోగంపై తరచూ వివాదాలు, మానవ హక్కుల సంస్థల నుంచి విమర్శలు వ్యక్తమవుతుంటాయి.

# మరోసారి ట్రంప్ టారిఫ్‌ల మోత..

అమెరికా వాణిజ్యాన్ని పునర్నిర్మించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పన్నుల విప్లవాన్ని వేగవంతం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చే షాక్‌ల నుంచి తప్పించుకుంటూ, స్థానిక అమెరికన్ కార్మికుల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా ట్రంప్ సర్కార్ సరికొత్త 'టారిఫ్ అస్త్రాన్ని' ప్రయోగించింది. వెట్టిచాకిరీ ద్వారా తయారయ్యే ఉత్పత్తుల దిగుమతులపై కఠిన ఆంక్షలు విధించడంలో విఫలమయ్యారనే నెపంతో భారత్, చైనా, బ్రిటన్ సహా దాదాపు 60కి పైగా ప్రపంచ భాగస్వామ్య దేశాలపై 10 శాతం నుండి 12.5 శాతం వరకు కొత్త దిగుమతి సుంకాలను విధిస్తున్నట్లు శ్వేతసౌధం ప్రకటించింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వెట్టిచాకిరీ ఉత్పత్తులపై ఎలాంటి చట్టపరమైన నిషేధాలు లేని చైనా, బ్రిటన్, జపాన్ వంటి దేశాలకు చెందిన దిగుమతులపై గరిష్ఠంగా 12.5 శాతం పన్ను భారం వేయగా.. చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో వెనుకబడిన భారత్, శ్రీలంక, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి దేశాల ఉత్పత్తులపై 10 శాతం పన్ను నిర్ణయించారు. నిజానికి భారత్‌పై కూడా 12.5 శాతం పెనాల్టీ టారిఫ్ విధిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, ఇటీవలి కాలంలో భారత్ చేపట్టిన నియంత్రణ చర్యలను గుర్తించిన అమెరికా వాణిజ్య ప్రతినిధి శ్రేణి.. భారత్‌పై సుంకాన్ని 10 శాతానికే పరిమితం చేసింది. అయితే చమురు, గ్యాస్, యూఎస్ఎంసీఏ ఒప్పందం పరిధిలోని నిత్యావసరాలకు ఈ టారిఫింగ్ నుండి మినహాయింపు లభించింది. భవిష్యత్తులో మితిమీరిన తయారీ సబ్సిడీలు ఇచ్చే దేశాలపై మరిన్ని సుంకాలు విధించేందుకు ట్రంప్ బృందం వ్యూహాలు రచిస్తోంది.


# కొమురవెల్లి భక్తులకు గుడ్‌న్యూస్.. మల్లన్న దర్శనం ఇక మరింత సులభం..!

తెలంగాణలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు శుభవార్త. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జూలై 26న అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు హాజరుకానున్నారుతెలంగాణలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు శుభవార్త. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జూలై 26న అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం, మనోహరాబాద్--సిద్దిపేట కొత్త రైల్వే మార్గంలో (మనోహరాబాద్--కొత్తపల్లి రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా) ఈ నూతన రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టేషన్‌లో హై లెవెల్ ప్లాట్‌ఫారమ్, ప్లాట్‌ఫారమ్ షెల్టర్, ప్రయాణికుల వేచి ఉండే గది, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, ఇతర ప్రాథమిక వసతులను కల్పించారు. భక్తులు, ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేలా ఆధునిక ప్రమాణాలతో స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్--సిద్దిపేట మధ్య నాలుగు డెమూ రైళ్లు నడుస్తుండగా, వాటికి కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్‌లో అదనపు స్టాపేజీ కల్పించారు. ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులతో కలిసి సిద్దిపేట--సికింద్రాబాద్ డెమూ రైలు నంబర్ 77654ను కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్ నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సేవలు హైదరాబాద్ మహానగరంతో ప్రాంతీయ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇతర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రయోజనం చేకూర్చనున్నాయిప్రతి సంవత్సరం మల్లన్న బ్రహ్మోత్సవాలు, జాతరల సందర్భంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు కొమురవెల్లికి తరలివస్తుంటారు. ఇప్పటి వరకు రోడ్డు మార్గంపైనే ఆధారపడాల్సి వచ్చిన భక్తులకు రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణం మరింత సులభం కానుంది. ప్రయాణ సమయం, ఖర్చు తగ్గడంతో పాటు భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం లభించనుంది. అంతేకాకుండా ఈ స్టేషన్ భక్తులకు మాత్రమే కాకుండా సిద్దిపేట పరిసర ప్రాంతాల ఉద్యోగులు, విద్యార్థులు, స్వల్ప దూర ప్రయాణికులకు కూడా ఎంతో ఉపయోగపడనుంది. రైల్వే అనుసంధానం వల్ల ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపు లభించడంతో పాటు స్థానిక వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ ప్రారంభంతో తెలంగాణలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రానికి మరో కీలక మౌలిక వసతి అందుబాటులోకి వచ్చినట్లవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆలోచనతోనే శాశ్వత మార్పు సాధ్యం: ప్రజాకవి ఉప్పు

## మావులూరి సాంబశివరావు స్ఫూర్తిని స్మరించుకున్న జన విజ్ఞాన వేదిక

హైదరాబాద్, జూలై 24 (తెలంగాణ పత్రిక): ఉద్యమం అంటే కేవలం పోరాటం కాదని, సమాజంలో శాశ్వత మార్పు తీసుకురావాలంటే శాస్త్రీయ ఆలోచన, అధ్యయనం, సామాజిక బాధ్యత అవసరమని ప్రజాకవి ఉప్పు మావులూరి సాంబశివరావు (ఉ.సా.) జీవితం, రచనలు చాటిచెప్పాయని జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్ పేర్కొన్నారు. ఉ.సా. వర్ధంతి సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సమాజంలో మార్పు అనేది నినాదాలతో కాకుండా ప్రజల ఆలోచనా విధానంలో వచ్చే పరివర్తనతో సాధ్యమవుతుందని ఉ.సా. తన రచనలు, ఉద్యమ ప్రస్థానం ద్వారా నిరూపించారని తెలిపారు. సాహిత్యం కేవలం భావ వ్యక్తీకరణ మాత్రమే కాకుండా సమాజాన్ని ప్రశ్నించే శక్తిగా ఉండాలని ఆయన విశ్వసించారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల సమస్యలు, సామాజిక అసమానతలు, వివక్ష, అవకాశాల లోపం వంటి అంశాలను ఉ.సా. తన రచనల్లో ప్రధానంగా ప్రస్తావించారని, సమస్యలను వివరించడమే కాకుండా వాటి మూలాలను విశ్లేషించి పరిష్కార మార్గాలను సూచించారని చెప్పారు. శాస్త్రీయ దృక్పథం, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం ఆయన జీవితానికి పునాదులుగా నిలిచాయని పేర్కొన్నారు. మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావనలు,



వివక్షకు వ్యతిరేకంగా ఆయన తన కలాన్ని ఆయుధంగా మలిచారని తెలిపారు. "బీసీ మ్యానిఫెస్టో", "పాదులేనిదే పందిరిలేదు", "కాపుల కార్చిచ్చు", "ఎడతెగని బీసీ రిజర్వేషన్ పంచాయితీ", "దళిత రణనినాదం", "ఆకాశంలేని సగం", "ఎదురీత సంపాదకీయాలు" వంటి రచనలు ఉద్యమ సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకు న్నాయని గుర్తు చేశారు. ఉ.సా. సంపాదకత్వంలో వెలువడిన



"ఎదురీత" మాసపత్రిక ప్రత్యామ్నాయ ఆలోచనలకు వేదికగా నిలిచి ప్రజా సమస్యలను చర్చలోకి తీసుకు వచ్చిందన్నారు. నేటి సమాజంలో అసమానతలు, మూఢనమ్మకాలు, విద్వేష భావనలు పెరుగుతున్న నేపథ్యంలో ఉ.సా. ఆలోచనలు మరింత అవసరమని పేర్కొన్నారు. ఉప్పు మావులూరి సాంబశివరావును స్మరించుకోవడం అంటే ఒక రచయితను గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణానికి మనల్ని మనం పునరంకితం చేసుకోవడమేనని లింగంపల్లి దయానంద్ పిలుపునిచ్చారు.

# నీలోజిపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-తెలంగాణ అభివృద్ధికి కేటీఆర్ సేవలు చిరస్మరణీయం**

**-ప్రజల గుండెల్లో బీఆర్ఎస్‌కు శాశ్వత స్థానం: సర్పంచ్ అనుముల భాస్కర్న్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమారు 100 మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, తెలంగాణ



రాష్ట్ర నిర్మాణానంతరం అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక ప్రగతి, సమాచార సాంకేతిక రంగ విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ గారి నాయకత్వం విశిష్టమైందని అన్నారు. తెలంగాణను దేశంలోనే అభివృద్ధి, పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టడంలో కేటీఆర్ పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రజల విశ్వాసం, తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీకి మూల సూత్రాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాలకిషన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రశ్నపత్రాల లీకేజీలను నిరసిస్తూ దమ్మపేటలో విద్యాసంస్థల బంద్

**-ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించిన ఎస్ఎఫ్ఐ**

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 24

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ, విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం దమ్మపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు యుగంధర్ మాట్లాడుతూ... ప్రశ్నపత్రాల లీకేజీలు: గత 12 ఏళ్లలో 157 పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవ్వగా, 86కి పైగా పరీక్షలు రద్దయ్యాయి. విద్యార్థుల




భవిష్యత్తు నాశనం: ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, మనోవేదనతో ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ప్రయోగించి దారుణంగా కొట్టారని విమర్శించారు. మహిళా విద్యార్థుల పట్ల క్రూరంగా వ్యవహరిస్తూ తొక్కిసలాట పరిస్థితులను సృష్టించారని మండిపడ్డారు. ఈ ఫాసిస్టు చర్యలకు బెదిరేది లేదని, విద్యార్థులు మరియు యువత డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మురహరి, రఘు, సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# కోటగిరిలో రోగులకు పండ్లు పంపిణీ

**-కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని.**

కోటగిరి తెలంగాణ పత్రిక 24.

కోటగిరి మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ శ్రేణులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెల్ల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయనకు కోటగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లవేళలా ఆయు ఆరోగ్యలతో సుఖసంతోషాలతో ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. తెల్ల రవికుమార్ మాట్లాడుతూ... తెలంగాణ భవిష్యత్ దిశా నిర్దేశం చేసే యువ నాయకుడు కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పాకెట్లు స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కరువు





చాయలు పంటలు పండక దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. సాగర్ లో నదులలో నీరు నిల్వ ఉన్నా కూడా రైతాంగానికి నీరును వదులకపోవడంపై వారు అగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి ఉండే రైతులకు నీరువాదులక తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ పై ఢిల్లీలో నీట్ విద్యార్థిని విద్యార్థులు ఆందోళన ఉద్యమాలు చేస్తుండడంతో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పై బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా సంఘీభావం తెలుపుతున్నామన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు పుట్టినరోజు వేడుకలను జరపకుండా సామాజిక కార్యక్రమాలు చేస్తూ కోటగిరి మండలం లోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మోరే కిషన్ శంకర్ గౌడ్ దేవేందర్ నజీర్ సమీర్ గంగాప్రసాద్ గౌడ్ చిన్న అరవింద్ కప్ప సంతోష్ కన్నం సాయిలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవతరం గళమెత్తితే లాఠీలతో సమాధానమా

**-విద్యార్థులపై బలప్రయోగాన్ని ఖండిస్తూ రామవరం పరిరక్షణ కమిటీ నిరసన**



రామవరం, జూలై 24 (తెలంగాణ పత్రిక): నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారాన్ని ప్రశ్నిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తూ, సామాజిక కార్యకర్త వాంగ్ చుక్ చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలుపుతూ రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామవరం జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ, దేశ భవిష్యత్తుకు పునాది అయిన యువత జీవితాలతో రాజకీయ ప్రయోజనాల కోసం చెలగాటమాడకూడదన్నారు. నేటి యువతే రేపటి భారత అభివృద్ధికి బలమైన పునాది అని, వారి ఆశయాలను అణచివేసే చర్యలు దేశ భవిష్యత్తుకు హానికరమని పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రామవరం పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొని విద్యార్థులకు మద్దతు ప్రకటించారు.

## డ్రైనేజిల పూడిక మురుగు నీరు చెత్తతో పెర్కుపోయిన కాలనీ

**-ఇబ్బంధులు ఎదుర్కొంటున్న ప్రజలు**



జగిత్యాల, జూలై 24 (తెలంగాణ పత్రిక): సారంగాపూర్ మండల్ రంగాపేట గ్రామంలోని ఎస్సి కాలనీలో నల్లాల వాటర్ పారిశుధ్యంపై అధికారులు పట్టించుకోవడం లేదని కాలని వాసులు వాపోయితున్నారు. ఎస్సి కాలనిలో దాదాపు 30 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారని కాలనిలో మురుగు నీరుతో నిండిన డ్రైనేజిల పూడిక తీయకపోవడంతో దోమలు ఈగల బేడదతో మలేరియా టైపాయిడ్ డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉందని కాలని వాసులు బేంబేలెత్తుతున్నారు. వాటర్ ట్యాంక్ దగ్గరలోని డ్రైనేజీలోకి వాటర్ సప్లై ఆగిపోవడంతో అక్కడ ఉన్న చెత్త చెదారం నీరుతో జామ్ అయ్యి కుళ్ళి మాళీనాలుగా పోరుకుపో వాడంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు వీదులు శుభ్రంగా లేకపోవడంతో పాములు ఇండ్లలోకి దూరే అవకాశం ఉందని కాలనీ వాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకోని సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ వాసులు వేడుకుంటున్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ?విమల రణదీవే తొలితరం కమ్యూనిస్టు యోధురాలు: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్



తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 24

దమ్మపేట: విమల రణదీవే తొలితరం కమ్యూనిస్టు యోధురాలని, ఎర్రజెండా చేతబట్టి పేదల సమస్యల పరిష్కారం కొరకు, కష్టజీవుల మహిళా హక్కుల కోసం తన జీవితాంతం కృషి చేశారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శుక్రవారం విమల రణదీవే 29వ వర్ధంతి సందర్భంగా సిఐటియు కార్యాలయంలో నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ... విమల రణదీవే 12 సంవత్సరాల చిన్న వయసులోనే సేవాదళ్ సభ్యురాలిగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు విదేశీ వస్త్రాల బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని అరెస్టయి, ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారని గుర్తుచేశారు. రబ్బరు, కాఫీ తోటల్లో పనిచేసే కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఆమె జీవితంలో ఎన్ని ఆటంకాలు, నిర్బంధాలు ఎదురైనా దేశంలో దోపిడీ నశించాలని, కష్టజీవుల కన్నీళ్లు తుడిచి వారి బతుకుల్లో వెలుగులు నింపడానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు విజయలక్ష్మి, యశోద, పద్మ, నరసమ్మ, మల్లేశ్వరి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట,జూలై 24(తెలంగాణ పత్రిక)

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగపేట మండల మాజీ అధ్యక్షుడు కుదుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కస్తూరిబా వృద్ధాశ్రమంలో శుక్రవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజ సేవే నిజమైన రాజకీయాల లక్ష్యమనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కుదుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవకు, యువత అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకుడని, ఆయన స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, నూతిలకంటి ముకుందం, ఆనందం, మాటూరి ఏడుకొండలు, కొమరం బాలకృష్ణ, ముప్పారాపు సందీప్, నాగవెంకట కృష్ణతో పాటు పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బీఆర్ఎస్ నేతలు

-మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

నంగునూరు, జూలై 24(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన దేవులపల్లి (గోనెపల్లి) ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు సమాచారం అందించారు. ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు కోల రమేశ్ గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, పార్టీ సీనియర్ నాయకులు దేవులపల్లి పెద్ద భూమయ్య, దేవులపల్లి హరిబాబు, దేవులపల్లి ఐలయ్య, శివన్నగారి చంద్రయ్య, దేవులపల్లి రమేష్, కొమ్మనగారి బాలరాజు, పెద్ద సిద్దయ్య, పెర్మని యాదయ్య, దేవులపల్లి రాజమౌళి, పాపిగారి రాజయ్య, మచ్చ చంద్రయ్య, ఐలయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం

-అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్

మంగపేట, జూలై 24:(తెలంగాణ పత్రిక)





ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి అక్కపెల్లి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గదాదాసు సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గదాదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఐక్యతే సంఘానికి బలమని పేర్కొన్నారు. అనంతరం మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్లకొండ ప్రవీణ్ కుమార్ (పూర్ణ స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా ఇప్పాల నరేష్ (మయూరి స్టూడియో), కోశాధికారిగా ఉగ్గుమల్ల గణేష్ (చిన్ని స్టూడియో), ఉపాధ్యక్షుడిగా పసుపులేటి రాజశేఖర్ (ఆర్.కే. స్టూడియో), సహాయ కార్యదర్శిగా పిల్లలమర్రి కార్తీక్ (వెన్నెల స్టూడియో), ప్రచార కార్యదర్శిగా శివనేని మహేష్ (శివ స్టూడియో), ముఖ్య సలహాదారులుగా పూజారి శ్రీనివాస్, తాటి కమలాకర్, కార్యవర్గ సభ్యులుగా గోడిశాల వీర వెంకట వరప్రసాద్, అనంతుల రవి, కోడం రాజు, ఇల్లందుల రాకేష్, వడ్లకొండ సాయిరాజు, ఎర్ర శ్రవణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. నూతన ప్రధాన కార్యదర్శి ఇప్పాల నరేష్ మాట్లాడుతూ, "సంఘం బలోపేతమే మా లక్ష్యం... సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం" అని అన్నారు. ఫోటోగ్రాఫర్లందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.నూతన అధ్యక్షుడు వడ్లకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "ఐక్యతే అభివృద్ధికి బాట... సంఘటిత శక్తియే విజయానికి మూలం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం, జిల్లా సంఘం ద్వారా అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు ప్రతి ఫోటోగ్రాఫర్‌కు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని ప్రతి ఫోటోగ్రాఫర్ సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు వడ్లకొండ వీరయ్య, సజ్జనపు రమేష్, బండి రాకేష్, గూడూరు ప్రవీణ్, గూడెపు శ్రవణ్ కుమార్, బుడగం రాజేష్, వంకాయల రాము, సంబశివరావు, సిద్దు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో వైభవంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





-కేక్ కట్ చేసి, ఆసుపత్రి రోగులకు పండ్ల పంపిణీ చేసిన మాజీ శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 24

దమ్మపేట:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకార అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, పార్టీ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

**ముఖ్య విశేషాలు:**

మాజీ ఎమ్మెల్యే భాగస్వామ్యం: నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

సామాజిక సేవా కార్యక్రమాలు: ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో పూర్వ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, దారా యుగంధర్, దారా మల్లికార్జున రావు, రావుల శ్రీను, అంకథ ఉమా మహేశ్వరరావు, దేవరాలపల్లి అజయ్ కుమార్, జలగం వాసు, అబ్దుల్ జిన్నా, పూర్వ మండల పరిషత్ అధ్యక్షురాలు సున్నం లలిత పాల్గొన్నారు.

అలాగే గాజుబోయిన యేసుబాబు, యార్లగడ్డ శ్రీను, గ్రామ సర్పంచ్ యాట్ల రాందాస్, కొమరం సుశీల, తోగర్త అనిత, పూర్వ సర్పంచ్ మొగిలి కృష్ణ, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు దారా రాము, బుడే, కాసిని శ్రీను, రెడ్డిమల్ల నాగయ్య, యలమంచి చంద్రశేఖర్, దండాబత్తుల కాంతారావు, మద్దెల పుల్లారావు, పాశం ప్రసాద్, వల్లేపు నాగేశ్వరరావు, గుడిపూడి రవి, గొర్రెపాటి వెంకటేశ్వరరావు, కౌలూరి నాగయ్య, గుమ్మడపు విష్ణు, మండవ సత్య, మోరంపూడి జయ ప్రసాద్, కోర్స వెంకటేష్, వాసం పండు, వెలుగోటి మహేష్, కౌలూరి ఏసు, వాడపల్లి ఆనంద రావు, బి.శ్రీను, గణేష్, సాయి, కందుకూరి రాంబాబు, సున్నం నరేంద్ర, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉన్నత విద్యాసంస్థల బంద్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 24

నీట్ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర సింగ్ ప్రధాన్ రాజీనామా చేయాలి. కొత్తగూడెం అమరవీరుల స్థూపం దగ్గర కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం. శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. తదనంతరం కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను అమరవీరుల స్తూపం దగ్గర దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి ప్రణయ్ కుమార్,ఎ.ఐ.ఎస్.ఎఫ్, జిల్లా కార్యదర్శి వరక.ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగ కృష్ణ పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి జె.గణేష్, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు అరుణ్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర బి.జె.పి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మూడుసార్లు (2017,2021,2024) సార్లు నీట్ పేపర్ లీక్ జరిగింది. ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆల్ ఇండియా పరీక్ష ఎన్ని సార్లు లీక్ కావడం దేశ చరిత్రలో ఈ ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కింది. పేపర్ లీక్ చేస్తున్నవారు బి.జె.పి ప్రభుత్వానికి అనుసనందంగా ఉన్నవారే అవడం గమనార్హం. 22.75 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షను రాశారని పేపర్ లీకేజ్ వల్ల వాళ్ళ భవిష్యత్ త్తు అంధకారంలో పడిందని, పేపర్ లీక్ వల్ల 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కు నిరసనగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పార్లమెంట్ ముట్టడికి శాంతి యుతంగా నిరసనకు వెళ్లిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం హుకుం జారీ చేసి పోలీసుల చేత విద్యార్థులపై విచక్షణారహితంగా దాడి చేయించిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం విద్యార్థుల పట్ల అమ్మనవేయంగా ప్రవర్తించిందని, దేశ భవిష్యత్తు మార్గదర్శకం కావలసిన విద్యార్థులు ఢిల్లీ పురవీధుల్లో నిరసనలు తెలియజేస్తున్నారని దీనికి పూర్తి బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం వహించాలనీ వారు అన్నారు. నీట్ లీక్ వల్ల ప్రాణాలు పోగొట్టుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి కింద న్యాయం చేయాలని వారి సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు విజయ్,జీవన్, ప్రేమ్, వినయ్,ప్రవీణ్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు మాణిక్యాల వినయ్, గుండాల సుజన్,ఎస్.ఎఫ్.ఐ నాయకులు సాయి సంతోష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# సోలేపేట సబ్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి: హరీశ్‌రావు

తెలంగాణ పత్రిక, ఆలేరు, జూలై 24:

ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండలం సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీశ్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన విద్యుత్ సరఫరా వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న లాగ్‌బుక్‌ను పరిశీలించి రైతులకు రోజుకు ఎన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు అంతరాయం లేకుండా 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా పొలాలకు నీరు అందించామని అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఉన్న వ్యవస్థను కూడా సమర్థంగా నిర్వహించలేకపోతోందని విమర్శించారు. బొమ్మలరామారం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన సమయంలో స్థానిక మహిళలు రెండు రోజులకు ఒకసారి మాత్రమే నల్లా నీరు వస్తోందని తమ సమస్యలను వివరించారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన మిషన్ భగీరథ వ్యవస్థను ఐదేళ్ల పాటు విజయవంతంగా నడిపిన తర్వాత ఇప్పుడు అదే వ్యవస్థను నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మిషన్ భగీరథ సక్రమంగా పనిచేస్తే దానికి బీఆర్ఎస్, కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ అక్కసుతోనే ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, కామారెడ్డి, యాదాద్రి, నల్గొండ, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మళ్లీ మహిళలు బిందెలు పట్టుకుని రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఇదే నిదర్శనమా అని ప్రశ్నించారు. రైతులు విద్యుత్ కోసం, ఎరువుల కోసం సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేయాల్సి వస్తోందని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మార్పా అని నిలదీశారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తెలియజేయడంతోనే సోలేపేట సబ్‌స్టేషన్‌కు ఆకస్మిక తనిఖీకి వచ్చామని చెప్పారు. సబ్‌స్టేషన్ ఆపరేటర్‌ను ప్రశ్నించగా గతంలో రైతులకు రోజుకు 14 నుంచి 15 గంటల వరకు విద్యుత్ సరఫరా చేశామని, అయితే ఈ వారం నుంచి ప్రభుత్వం ఆదేశాల మేరకు 12 గంటలు మాత్రమే ఇవ్వాలని సూచించారని తెలిపాడని హరీశ్‌రావు వెల్లడించారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న 12 గంటల విద్యుత్‌లో కూడా రెండు, మూడు సార్లు ట్రిప్పింగ్ జరుగుతోందని, అలాంటప్పుడు రైతులు ఎలా వ్యవసాయం చేసుకోవాలని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో అందించిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇప్పుడు ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ విషయంలో తామే పేటెంట్ అంటూ మాట్లాడుతున్నారని, అయితే వారి పేటెంట్ అంటే ఉచిత విద్యుత్‌ను ఉత్త విద్యుత్‌గా మార్చడమేనా అని విమర్శించారు. ప్రస్తుతం నారుమళ్లు పోసే, నాట్లు వేసే అత్యంత కీలక సమయంలో రైతులకు నీరు, విద్యుత్ అత్యవసరమని, కానీ ప్రభుత్వం సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం ఇందుకు నిదర్శనమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియోజకవర్గంలోని తిప్పర్తి మండలం, జగిత్యాల జిల్లా ఐలాపూర్, బాల్కొండ, కోహీర్ మండలం దిగ్వాల్, సిద్దిపేట జిల్లా కాజీపూర్, సిరిసిల్ల, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో కూడా రైతులు విద్యుత్ సమస్యలపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి 23 వేల మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం కల్పించి కాంగ్రెస్ చేతిలో రాష్ట్రాన్ని అప్పగించిందని, ప్రస్తుతం రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల లోడ్ కూడా లేని పరిస్థితిలో రైతులకు విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు 4 వేల పెన్షన్, రూ.15 వేల రైతుబంధు, మహిళలకు రూ.2,500, విద్యార్థి భరోసా వంటి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రతి పథకంలో కోతలే పెడుతోందని ఆరోపించారు. రైతుబంధు, బోనస్, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, రైతు బీమా తదితర పథకాలన్నింటిలో కోతలు విధించిందని విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని ప్రకటించారని, అయితే సోలేపేట సబ్‌స్టేషన్ రికార్డుల్లో మాత్రం రైతులకు 12 గంటలే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. భట్టి విక్రమార్క దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెబుతున్న మాటలు ఒకలా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, బొగ్గు నిల్వల నిర్వహణలో వైఫల్యం కారణంగానే కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 1,600 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు నెలలుగా మూతపడి ఉన్నాయని పేర్కొన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 270 మెగావాట్ల యూనిట్ కూడా నిలిచిపోయిందని చెప్పారు. సింగరేణి బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ మొత్తం 1,870 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఎందుకు నిలిచిపోయిందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే ఆదాయం ఉండదనే ఉద్దేశంతో విద్యుత్ ఉత్పత్తిని తగ్గించి రైతులకు కోతలు పెడుతున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్ లేక కాదు, రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గతంలో రైతులకు మూడు గంటల విద్యుత్ చాలంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం గ్రామీణ రైతులకు కూడా అదే స్థాయిలో విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తే తప్ప ప్రభుత్వం స్పందించడం లేదని, దేవాదుల మోటార్ల విషయంలో కూడా తాము ప్రశ్నించిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లలో నిలిచిపోయిన 1,870 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని వెంటనే పునరుద్ధరించి రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో బోర్లు అడుగంటిపోయే సమయంలో రైతులకు విద్యుత్ అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథపై తక్షణమే సమీక్ష నిర్వహించి ప్రతిరోజూ ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బొమ్మలరామారం మండలంలోనే 10 రైతు బీమా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు వేల మంది రైతుల కుటుంబాలకు రైతు బీమా పరిహారం ఐదు నెలలుగా అందలేదని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు మరణించిన వారం రోజుల్లోనే రూ.5 లక్షల బీమా పరిహారం అందే విధంగా రైతు బీమా పథకాన్ని తీసుకొచ్చిందని, ప్రస్తుతం ప్రభుత్వం ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించలేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించిన హరీశ్‌రావు, చనిపోయిన రైతుల కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల రైతు బీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అవసరమైతే దీన్ని ఈనాడు ఫ్రంట్‌పేజీ శైలిలో బాక్స్ ఐటెమ్స్, సబ్‌హెడ్లు, కోట్స్, హైలైట్ పాయింట్లతో ఇంకా పెద్దగా కూడా సిద్ధం చేసి ఇవ్వగలను.

# పాపన్నపేటలో ప్రమాద బాధితులను పరామర్శించిన

**-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

పాపన్నపేట, జూలై 24:(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ గత వారం రోజుల క్రితం హైద్రాబాద్ శివారులో మేకలను అమ్మడానికి వెళ్లి నిద్ర రావటంతో రోడ్డు పక్కన తమ వాహనాన్ని నిలపగా, ప్రమాదవశాత్తు కంటైన్నర్ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం రోజు పాపన్నపేటలోని ఆయన స్వగృహాలకు వచ్చి ఇరువురు కుటుంబీకులను పరామర్శించారు. మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ కుటుంబాలకు,గాయపడి ఇంట్లో మంచంపై చికిత్స పొందుతున్న చిన్న కటికే గౌస్ లకు తమ వంతుగా పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్,పాపన్నపేట చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్,పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎండీ.సద్దాం,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్. మల్లప్ప,నాగ్సన్ పల్లి సర్పంచ్ దండెం దుర్గేశ్,కుర్తివాడ సర్పంచ్ చెట్టుకిందిశ్రీధర్,మాజీ ఉప సర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముషెట్టి కిష్టయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్,సుంకరి ఆంజనేయులు,బెస్త శ్రీశైలం, కుర్తివాడ ప్రసాద్ గౌడ్,క్యాశగల్ల ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు సీతానగరం రాజు,కుమ్మరి పోచయ్య, యేసు,చిన్న కటికే ఇబ్రహీం,ఎండీ. రఫీ,ఎండీ.రషీద్,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ

ఇల్లంతకుంట, జూలై 24 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ తో పాటు ప్రధాన కార్యదర్శి కొయ్యడ రాజయ్య, వంగ జ్ఞానేశ్వర్, కోశాధికారి, ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్, గుండ రమేష్, సుదుగోని కిష్టయ్య సారా శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం ముస్కాన్ పేట గ్రామంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నాయకులు సందర్శించారు. విగ్రహానికి మరమ్మతులు చేపట్టి, ఆగస్టు 18న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు ముందుగా విగ్రహాన్ని మండల కేంద్రంలో పెడతామని గజ్జల రాజశేఖర్ తెలిపారు.

# గుంజేడు ముసలమ్మ దేవాలయానికి నూతన ఇన్‌చార్జ్ గా సత్యనారాయణ



కొత్తగూడ మండల ప్రతినిధి:- జులై 24. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని గుంజేడు గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ ముసలమ్మ దేవాలయానికి నూతన ఇన్‌చార్జ్‌గా, నిడిగొండ సత్యనారాయణ నియమితులయ్యారు. ఇటీవల ఈ దేవాలయంలో ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహించిన అనిల్ బదిలీపై వెళ్లడంతో, దేవాదాయ శాఖ అధికారులు నిడిగొండ సత్యనారాయణను ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సత్యనారాయణ మహబూబాబాద్ జిల్లాలోని శివాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)గా విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతల కింద గుంజేడు శ్రీశ్రీశ్రీ ముసలమ్మ దేవాలయం ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. తధానంతరం శ్రీశ్రీశ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయం పూజారులు, కమిటీ సభ్యులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిడిగొండ సత్యనారాయణ ను శాలువతో సత్కరించి, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

**-ఆత్మహత్యలకు పాల్పడ్డ విద్యార్థి కుటుంబాలకు కోటి రూపాయల పైన ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**-దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ డిమాండ్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 24 (తెలంగాణ పత్రిక):

నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వేంటనే రాజీనామా చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్ తో కలిసి విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగిందన్నారు. శుక్రవారం మండల పరిధి రామునిపట్ల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రాథమిక పాఠశాల ఆయా గ్రామాలలోని బంద్ చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి 100 కి పైగా పరీక్ష పేపర్లను లీక్ చేసిందని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని, నీటి పేపర్ లీకేజీ కి కారకుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానులను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగ ఆందోళన కార్యక్రమాల ను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నకిలీ పోలీసులు, మతోన్మాద వ్యక్తులకు పోలీసులు అండగా ఉండటం సిగ్గు చేటన్నారు. నీట్ పేపర్ లీక్ అయిన సందర్భంగా మనస్తాపం చెందిన కొంత విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో ప్రకటిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ , ప్రజాసంఘాల, నాయకులు రిత్తిక్ , రక్షిత్, మధు , శశి కుమార్ , లక్ష్మణ్, అరవింద్ , భార్గవ్ పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 24, తెలంగాణ పత్రిక

నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలు, పేపర్ లీకేజీ ఘటనలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్‌టీఏను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ బంద్‌కు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అంగురి రంజిత్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జశ్వంత్, సాయితేజ, రాకేష్, హరీష్, వివేక్, స్నేహిత, సంజన, హరిణి, విద్య, మని, ప్రదీప్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు తగ్గుతున్నాయి, వరి పంట తగ్గించండి : తహసీల్దార్ సరిత



మునగాల – ప్రతినిధి, జూలై 24, తెలంగాణ పత్రిక

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, మాధవరం, వెంకటరామపురం, జగన్నాథపురం, రేపాల గ్రామాలలో ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల పంటలపై జరిగే నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కొక్కిరేణి గ్రామంలో ప్రత్యేక అతిథిగా తహసిల్దార్ సరిత పాల్గొని, కాలువలనుండి పంటకు సరిపోయే నీళ్లు వచ్చే అవకాశం లేనందున, వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని ప్రస్తుతం బోర్లు, మోటార్లు కూడా భూమిలో నీరు లేకపోవడం వలన సరిగా నడిచే పరిస్థితిలో లేవని, ముందు ముందు ఇంకా ఇబ్బందిలు ఎదురయ్యే అవకాశం ఉందని కాబట్టి రైతులు వరి పంటను సాగు చేయడం వలన నీరు అందక పంట ఎండిపోయి రైతు నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి వరి పంట తగ్గించుకోవాలని, వరికి బదులు తక్కువ నీరు అవసరమైన ఆరు తడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, బొబ్బర్లు, ఆముదం, ఉలువలు, కూరగాయలు, జొన్నలు, సజ్జలు తదితర పంటలను వేసుకోవాలని, నీటిని పొదుపు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునీత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలతో రోగనిరోధక టీకాలు, ఎన్‌సీడీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 24

శుక్రవారం డిప్యూటీ జిల్లా వైద్య ట ఆరోగ్య అధికారి (డిప్యూటీ డిఎంహెచ్ఓ), జిల్లా శిశు ఆరోగ్య రోగనిరోధక టీకాల కార్యక్రమ అధికారి డా. ప్రతాప్, జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా. దినేష్‌తో కలిసి మణుగూరు కరకగూడెం మండలాలకు చెందిన ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగనిరోధక టీకాల కార్యక్రమం, పిల్లల పూర్తి టీకాల కవరేజ్, డ్రాప్‌అవుట్ మిస్డ్ కేసుల గుర్తింపు, యూ–విన్ పోర్టల్‌లో సకాలంలో నమోదు, హై రిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక టీకా కార్యక్రమాల నిర్వహణ, వ్యాక్సిన్ నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. అలాగే ఎన్‌సీడీ ( నాన్ కమ్యూనికేబుల్ డిసీస్) కార్యక్రమంలో హైపర్‌టెన్షన్, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్, లక్ష్యాల సాధన, స్క్రీనింగ్ నాణ్యత, ఫాలోఅప్ సేవలు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఏఎన్ఎం తమ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సీహెచ్ఓ నాగభూషణం, హరికిషన్‌తో పాటు మణుగూరు కరకగూడెం ప్రాంతాలకు చెందిన ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అందించాలి

–యూజీడీ, రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మేయర్ మూడ్ గణేష్ వినతి

కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఉపముఖ్యమంత్రి కొత్తగూడెం పర్యటన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ముఖ్యంగా



నగరవ్యాప్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ ఏర్పాటు కోసం తగిన నిధులు మంజూరు చేయాలని, పట్టణంలో పెరుగుతున్న రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారుల విస్తరణతో పాటు రోడ్ల మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనుల ద్వారా నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చని, కార్పొరేషన్ ప్రారంభ దశలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని మేయర్ కోరారు. మేయర్ సమర్పించిన వినతిపత్రంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్పొరేటర్లు ఎండీయూసు బోయిన విజయకుమార్, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హై స్కూల్‌లో ఘనంగా మెహందీ ఫెస్ట్

ఇల్లంతకుంట జూలై 24 తెలంగాణ పత్రిక

విద్యార్థులలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఇల్లంతకుంట మండలం కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం మెహందీ ఫెస్ట్ – 2026 ఘనంగా నిర్వహించారు.చేతులకు గోరింటాకు, మనసుకు సంతోషం' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు కళలు, సంస్కృతి, సాంప్రదాయాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు





తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల గోరింటాకు డిజైన్లను చక్కగా తీర్చిద్ది పోటీలో ఆసక్తిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి ఉపాధ్యాయినులు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, సునీత, స్వాతి, ఉష ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వాతావరణ హెచ్చరికలను పట్టించుకోక రైతులను నష్ట పరిచిన ప్రభుత్వం

–ముందస్తు అవగాహన కల్పించడంలో వైఫల్యం..
–నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి
–రైతు నాయకుడు ఏల్పుల అయిలయ్య యాదవ్ డిమాండ్

నంగునూరు, జూలై 24 (తెలంగాణ పత్రిక):

వాతావరణ శాఖ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో రైతులకు చేర వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతు నాయకుడు ఏల్పుల అయిలయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శుక్రవారం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారాన్ని రైతులకు అందించక పోవడం వల్ల వందలాది మంది రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాతావరణ శాఖ ఈ ఏడాది ఏప్రిల్ 13న తొలి హెచ్చరిక, ఏప్రిల్ 29న రెండో హెచ్చరిక జారీ చేయడంతో పాటు జూన్ 30న మరోసారి భారీ వర్షాలు, వాతావరణ అస్థిరతపై ప్రత్యేక హెచ్చరికలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ హెచ్చరికలను గ్రామస్థాయిలో రైతులకు చేరవేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించి సాగు ప్రణాళికల్లో మార్పులు చేయాల్సిన సమయంలో అధికారులు స్పందించకపోవడం వల్ల తీవ్ర నష్టం సంభవించిందన్నారు. రోహిణి కార్తెను అనుసరించి జూన్ 25 ప్రాంతంలో వర్షాలు అనుకూలంగా ఉంటాయనే ఆశతో పలువురు రైతులు నారు మళ్లలు సిద్ధం చేసుకుని వరి సాగుకు ఏర్పాట్లు



చేసుకున్నారని తెలిపారు. అయితే అనంతరం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో అనేక ప్రాంతాల్లో నారు మళ్లలు ఎండిపోవడం లేదా దెబ్బతినడం జరిగిందన్నారు. ఫలితంగా రైతులు విత్తనాలు, ఎరువులు, నారు పెంపకానికి చేసిన పెట్టుబడులను కోల్పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలు రైతులకు అత్యంత కీలకమని, అలాంటి సమాచారాన్ని గ్రామస్థాయిలో ప్రతి రైతుకు చేరవేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు రైతు వేదికలు, గ్రామసభలు, రైతు సమన్వయ సమావేశాల ద్వారా ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఉంటే నష్టాన్ని కొంత మేర నివారించే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం నష్టపోయిన రైతులను వెంటనే గుర్తించి ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. నారు మళ్ళు, విత్తనాలు, సాగు ఖర్చుల నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని బాధిత రైతులకు తక్షణ ఆర్థిక సాయం, నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మార్గదర్శకాలు జారీ చేయాలని, అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వాతావరణ హెచ్చరికలను సకాలంలో రైతులకు చేర వేసేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఏల్పుల అయిలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీలు, రైతు వేదికలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, డిజిటల్ మాధ్యమాలను సమన్వయం చేస్తూ వాతావరణ సమాచారాన్ని నేరుగా రైతులకు అందించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు పంట మార్పిడి అవగాహన సదస్సు

–సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ సూచనలు
–గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి:– జూలై 24. (తెలంగాణ పత్రిక):–

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పాటిమీద తండా గ్రామంలో, శుక్రవారం రోజున వర్షాభావ పరిస్థితుల పరిస్థితుల నేపద్యంలో రైతులకు రైతులకు ప్రత్యామ్నాయ పంటలు అలాగే పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రైతులు తక్కువ నీటితో సాగు




చేయగల పెసర్లు, కందులు, మినుములు, ఆయిల్ ఫామ్, బొబ్బర్లు, జొన్నలు ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అలాగే పంట మార్పిడి ద్వారా



భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులు, ఆదాయం పెరుగుతాయని వివరించారు. తధానంతరం మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ రైతులకు ప్రభుత్వ సూచనలు, శాఖ అందిస్తున్న సేవలు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పంట నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మధు, గ్రామ సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ వెంకన్న, రైతులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

-రైతులకు ఎరువుల లభ్యతలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో కామారెడ్డిజిల్లాలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, రైతులకు అవగాహన కల్పించడం, ఎరువుల లభ్యత, ఈ-పీఓఎస్ స్టాక్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గుచూపేలా పంటల వైవిధ్యీకరణ పై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో రైతు సమావేశాలు, అవగాహన సదస్సులు, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయదగిన ప్రత్యామ్నాయ పంటలు, శాస్త్రీయ సాగు విధానాలు, నీటి వినియోగాన్ని తగ్గించే వ్యవసాయ పద్ధతులపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల లభ్యతపై సమీక్షిస్తూ, ఈ-పీఓఎస్ లో పెండింగ్‌లో ఉన్న స్టాక్ వివరాలను వెంటనే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాలు, సహకార సంఘాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో వెంటనే నిర్ధారించి నవీకరించాలని సూచించారు. దీంతో రైతులు యాప్ ద్వారా సమీప కేంద్రాల్లో ఎరువుల లభ్యతను తెలుసుకొని సులభంగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లోని స్టాక్, ఈ-పీఓఎస్‌లో నమోదైన స్టాక్, భౌతికంగా ఉన్న గ్రౌండ్ స్టాక్ మూడు పూర్తిగా సరిపోలేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి వ్యత్యాసాలు ఉన్నా వెంటనే సరిదిద్ది రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు ప్రణాళికతో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి (డీఏఓ), జిల్లా సహకార అధికారి (డీసీఓ)రామ్మోహన్. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు, మంజీరా ఎల్ఐఎస్ భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

-ప్రాజెక్టుల అమలులో శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి , జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు , మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనులు, ప్రాజెక్టుల అమలు పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత గల సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతి దశను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూ యజమానులకు సంబంధించిన సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని, పరిహారం చెల్లింపులు నిబంధనల మేరకు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి, ప్రజలకు సాగునీటి ప్రయోజనాలు త్వరగా అందేలా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (నీటిపారుదల శాఖ), కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, భూసేకరణ సూపరింటెండెంట్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతలో చైతన్యం నింపిన గూడూరు సీఐ వినయ్ కుమార్

-డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువుతోనే భవిష్యత్ నిర్మించుకోవాలని పిలుపు

గూడూరు మండల ప్రతినిధి:- జులై 24.
(తెలంగాణ పత్రిక):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యువతలో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు, గూడూరు సీఐ వస్రా వినయ్ కుమార్ ఆధ్వర్యంలో, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 9.2 కిలోమీటర్ల మేర పరుగెత్తి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, మంచి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడానికే కాకుండా సమాజంలో యువతకు మార్గనిర్దేశం చేయడం, నేరాల నివారణకు అవగాహన కల్పించడం కూడా తమ బాధ్యతేనని పేర్కొన్నారు. సీఐ వినయ్ కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు, యువత అభినందిస్తూ.. పోలీసుల సామాజిక బాధ్యతకు ఇది మంచి నిదర్శనమని ప్రశంసించారు.

# కామారెడ్డి లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఒక్కటే

-అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు, దొంగ బిల్లులకే బీజేపీ అడ్డంకి
-కామారెడ్డి లో చైర్మెన్ సార్ లేదు చైర్మెన్ మేడం మాత్రమే ఉంది
-గడువు పూర్తి అయినప్పటికీ తాయ్ బజార్ పేరిట వసూళ్లు చేస్తున్నారు
-మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే పనిముట్ల విషయంలో 8 లక్షల రూపాయల స్కాం జరిగింది
-మున్సిపల్ అధికారులు చెల్లించిన బిల్లుల విషయంలో జరిగిన అవినీతి పై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తాం

కామారెడ్డి, జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కామారెడ్డి లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఒక్కటే పంపకాలలో భాగంగా ఒకరు చైర్మెన్, ఇంకొకరు వైస్ చైర్మెన్ పదవులను, ఒకరు 3 కో ఆప్షన్ ఇంకొకరు ఒక కో ఆప్షన్ పదవులను తీసుకున్నారని, వాళ్ళకి పంపకాలలో ఇబ్బందులు అయి నిన్న మున్సిపల్ సమావేశాన్ని వాయిదా వేశారు తప్ప బీజేపీ అడ్డుకోలేదని అన్నారు. అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు, దొంగ బిల్లులకే బీజేపీ అడ్డంకి అని అన్నారు. గత ఎజెండాలో అనేక అంశాలు అవినీతికి పాల్పడే విధంగా ఉన్నాయి అని అప్పుడు సమావేశంలో ఆమోదించనీ బిల్లులను మళ్లి ఎజెండాలో పెట్టీ ఆమోదం కోసం ప్రయత్నం చేస్తే బీజేపీ అడ్డుందని అన్నారు. కామారెడ్డి లో చైర్మెన్ లేదు చైర్మెన్ మాత్రమే ఉంది అని ఒకాయన చైర్మెన్ సార్ నీ పోన్ చేస్తున్నారట ఆది తప్పు అని అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే భయపడి ఇవ్వొద్దు అని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంకు వస్తే న్యాయం చేస్తామని అన్నారు. గడువు పూర్తి అయినప్పటికీ తాయ్ బజార్ పేరిట ఇష్టం ఉన్నట్టు వసూళ్లు చేస్తున్నారు అని, వాళ్ళు వసూళ్లు మానేయాలని అన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే పనిముట్ల విషయంలో 8 లక్షల రూపాయల స్కాం జరిగిందనీ టెండర్ పిలవకుండా కొనుగోలు చేశారని ఆరోపించారు. మోటార్ల పాడైన, చెత్త బండి పాడైన, చెత్త ట్రాక్టర్ పాడైన పట్టించుకునే నాథుడే లేదని కేవలం బిల్లులు లేపడం, వసూళ్లు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు చెల్లించిన బిల్లుల విషయంలో జరిగిన అవినీతి పై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తాం అని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

-గూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో



గూడూరు మండల ప్రతినిధి:- జూలై 24. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని స్థానిక 365 జాతీయ రహదారి అంబేద్కర్ సెంటర్ లో, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తధానంతరం కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో, గూడూరు మండల కేంద్రంలో వృద్ధులకు, వికలాంగులకు బిర్యాని ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, సీనియర్ నాయకులు బోడ కిషన్, వాంకుడోత్ కటార్ సింగ్, మండల మాజీ కో - ఆప్షన్ సభ్యుడు ఎండి. రహీం పాషా, భూక్య సురేష్ నాయక్, సంపంగి రాములు, నూకల అశోక్, చిదురు హరీష్, మండల కుమార్, బానోత్ మధ్య, బోడ బాలు, దోమ వెంకన్న, నాయిని ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపూర్ శివారులో ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ అధికారులు



కామారెడ్డి, జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామరెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 4000 ఈతమొక్కలు నాటడం జరిగింది ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1 గ్రూపు వారు 2000 చెట్లు సొసైటీ నెంబర్ 2 గ్రూపు వారు 2000 చెట్లు నాటడం జరిగింది ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని మరియు ఈత మొక్కలు తాటి మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు అలాగే కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ ఒక్కొక్క మొక్కపరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారుఅందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్ ట్రైనింగ్ ఏ ఈ ఏస్ అరుణ్ చంద్రఎక్సైజ్ సీఐ లు సంపత్ కృష్ణ ,సుందల్ సింగ్ ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్, రచన పంచాయతీ సెక్రెటరీ మాధవి లత గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, జీవన్ గౌడ్ ,చంద్ర గౌడ్, నారా గౌడ్, గోపి గౌడ్, శ్రీధర్ గౌడ్ ,రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్ ,ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి, పవన్, బాబు ,శరత్ ,దినేష్ అమృత్ రెడ్డి ,రాజు ,శంకర్ ,వందన ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిలక రాజు ఎన్నిక

రాజేంద్రనగర్ప్రతినిధి, జూలై 24 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ దేవరాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలో గిలక రాజును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిలక రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో పాటు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ, సంఘం పట్ల విధేయుడిగా ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మహాసభలో పాల్గొన్న నాయకులు గిలక రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన సేవలు సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో బీసీ బిల్లు ఆమోదించాలి



మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 24:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ అమరవీరుల స్థూపం దగ్గర శుక్రవారం నాడు విలేకరుల సమావేశం బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోయపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఆమోదించాలని నిర్వహించడం జరిగింది. బీసీ జనాభా తమాషా ప్రకారం రాజకీయ ఉద్యోగ మరియు ఇతర రంగాలలో రిజర్వేషన్లు వర్తించేటట్టుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు పార్లమెంటు ఉభయ సభలలో తమ గొంతు వినిపించి బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించేటట్టుగా చేయవలసిందిగా కోరుతున్నాం. వివిధ రకాల కారణాలు చూపుతూ బీసీ బిల్లు ఇదే విధంగా పెండింగ్లో ఉంచినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తగిన గుణపాఠం బీసీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ ఐక్యంగా కలిసి మీ మీ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతాం. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ దాసరాజు జయరాజు, మరియు బీసీ జేఏసీ చేగొండిమురళి యాదవ్, ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

-మరియ సదన్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించిన మాజీ ఎంపీపీ దిద్యాలు జయమ్మ శ్రీనివాస్.



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 24,తెలంగాణ పత్రిక.

బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఐ టీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50 వ పుట్టిన రోజు వేడుకలు పెద్దతుప్రా గ్రామంలోని మరియా సదన్ వృద్దాశ్రమం లో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అధ్యర్యం ఘనంగా నిర్వహించారు . కేక్ కట్ చేసి అక్కడి వృద్దులకు బ్రేడ్, పండ్లు పంపకాలు చేసారు. కె టీ అర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరియా సదన్ లో ప్రతేక ప్రార్ధనలు చేయించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్,ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, ఉపాధక్షులు రాజశేఖర్ గౌడ్, పెద్ద తుప్రా సర్పంచ్ సుమలత రాజు యాదవ్, జుకల్ సర్పంచ్ ప్రసాద్ గౌడ్,గ్రామా కమిటీ అధ్యక్షులు దిద్యాల శశికాంత్, దిద్యాల గౌతమ్, కుమార్ యాదవ్ వార్డ్ సభ్యులు నల్లోల అశోక్, దిద్యాల నరేష్, దిద్యాల సునీత రాజు,గ్రామస్థులు దాసు,విజయ్, చింటూ,అరవింద్, శివ, ప్రకాష్ , నగేష్, మహేష్,దాసు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

-చౌదరి గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం.



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 24 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందిస్తే రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన గాలి లభిస్తుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెట్లను పెంచి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మలచల మోహన్రావు కుమ్మరి పెంటయ్య,మామిళ్ళ సబిత,బక్కరాజు, గ్రామ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచే కుమార్ దేవేందర్, పొగాకు మల్లేష్ తాళ్ల ప్రసాద్ గౌడ్ ముత్యాల గౌడ్ పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి పండుగ విశిష్టత

-కవి,లెక్చరర్ ఉమాశేషా రావు

కామారెడ్డి, జూలై 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శయన ఏకాదశి,తెలంగాణ లో యకసి అంటారు. హిందూ సం ప్రదాయంలో అత్యంత ప్రాము ఖ్యత ఉన్న తొలి ఏకాదశి పం డుగలకు ఆది. ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిఅంటా రు. సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశు లు ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి, శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెం డు ఏకా దశులు వస్తాయి. ఏ దో ఒక ప్రత్యేకతను సంత రిం చుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్న టువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేం ద్రియం అయిన మనసు కలిపి తే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముఖంగా పనిచేసే సమ యమే ఏకాదశి.తొలి ఏకాదశి విశిష్టత ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా ఆషాఢ శుద్ధ ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి,ప్రథమ ఏకాదశి,హరి వాసరంఅని కూ డా అంటారు. ఈ రోజు నుంచీ శ్రీమహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని శయన ఏకాదశి అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాలు పరస్పర సంబంధాన్నీ, వాటి గమనాన్ని బట్టి సం కేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుం డి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు.సూర్యుడు దక్షిణం వైపుకు మరలినట్లు, ఈ రోజు నుంచిదక్షిణాయనప్రారంభాన్ని సూచిస్తుంది. అంతేగాక చాతు ర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొద లుకొ ని, కా ర్తీక మాస శుక్ల పక్ష ద్వా దశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వా దశి వరకు ఆచరించవలెనని పురాణాలుచెబుతున్నాయి.తొలి ఏకా దశి జరుపుకొను విధా నం నియమాలుమహిమాన్వి తమైన ఈ ఏకాదశి పర్వదినా న వ్రతాన్ని ఆచరిస్తే సూర్యచం ద్రగ్రహణములలోభూమిదానా లిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేలసంవత్స రాలు తపస్సు చేసినంత పు ణ్యం లభిస్తుందని ఏకాదశి వ్ర త మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వి సతీ సక్కుభాయి ఈ వ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది.వ్రతం లోనిప్రధాననియమాలుఉపవాస ఫలితాలు ఈ వ్రతాన్ని ఆచరించ దలచినవారు దశమి నాడు రాత్రి నిరా హారులై ఉండి ఏకాదశి నాడు సూర్యో దయానికి ముందుగా కాలకృ త్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసంఉండాలి.అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం పనికి రాదు. కాని పనులు, దుష్ట ఆలోచనలు చేయకూ డదు. ఆ రోజు రాత్రంతా జా గరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్యతాంబూలాలుసమర్పిం చి భోజనం చేయాలి. అన్నదా నం చేయడం చాలా మంచిది ఏకాదశి వ్రతమాచరించేవారు ఇవి తినరాదు. ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోద యానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి, శ్రీహరి నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణు మూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్కెర పొంగ లిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి.ఏకాదశి వ్రతమా చరించే వారు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడి కాయ, చింతపం డు, ఉసిరి, ఉలవలు, మినుము లు తీసుకోకూడదు. అదేవిధం గా మంచంపై శయనించడం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టతను గురించి పద్మ పురా ణంలో వివరించారు. అష్టక ష్టా లతో తల మునుకలౌతున్న మానవజాతిని ఉద్ధరించ టాని కి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడనీ, ఈ వ్రతా న్ని నియమనిష్ఠలతో ఆచరిం చిన వారు సమస్త వ్యధల నుం చీ విముక్తి పొందగలరనీ, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభి స్తుం దనీ పద్మ పురాణంలో పే ర్కొన్నారనిచెప్తుంటారు.ఈరోజు నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు 'చాతుర్మాస్య వ్రతం' అ వలంబిస్తారు. శాకాహారులై ఉపవాసవ్రతంఆచరించాలన్నది, ఈ చాతు ర్మాస్యవ్రత నియ మం. ఏకాదశినాడు ఉపసించి, మర్నాడు పారణ చేసి, ప్రసాదం తీసుకొనివ్రతంముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పం డుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశినివేడుకచేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఏ రకమైన తెగుళ్ళు సోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవకూడదని దణ్ణం పెట్టుకుంటారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడి గా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవే ద్యం గా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు. తొలిఏకాదశినాడుఈపేలపిండినితప్పకుండా తినాలని విశ్వసిస్తారుతొలి ఏకాదశి రోజున శేషసాయిని పూజిస్తేప్రతి నెలా వచ్చే ఏకా దశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలుచేకూరుతాయని పండి తులు అంటున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ,శకట ఆరాధనలు చేస్తారు. ప్రాశస్త్యం ముఖ్యంగా ఆషాఢ మాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి, శేషశాయిఅయినలక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణు మూర్తి పాలకడలిపై యోగ నిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి' అని కూడా అంటారు. సతీ సక్కు బాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రా త్రికి జాగారం చేసి, మర్నాడు ద్వా దశినాటిఉదయంవిష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉప క్రమించే విష్ణువు మళ్ళీ నా లుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొం టాడంటారు. దానిని 'ఉత్థాన ఏకాదశి' అంటారు. ఆ తర్వా త రోజు వచ్చే ద్వాదశినే 'క్షీరా బ్ధి ద్వాదశి అంటారు. ఈనాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూచాతుర్మా స్యదీక్ష చేస్తారు.

## భవ్య టాలెంట్ స్కూల్‌లో ఉచిత నేత్ర--దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

-200 మందికి ఉచిత వైద్య పరీక్షలు.. నిపుణుల సలహాలతో ఆరోగ్య అవగాహన

శేరిలింగంపల్లి జూలై 24,(తెలంగాణ పత్రిక)

మియాపూర్ అల్విన్ కాలనీలోని భవ్య టాలెంట్ స్కూల్ సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన ఉచిత నేత్ర--దంత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎలైట్ ఐ హాస్పిటల్ మరియు విజయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్స్, మదీనగూడ సంయుక్త సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 200 మంది ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణులైన వైద్యుల సలహాలు పొందారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో నేత్ర, దంత సంబంధిత సమస్యలను అత్యాధునిక పరికరాలతో పరీక్షించిన వైద్యులు, అవసరమైన వారికి తగిన చికిత్సలు, మందులు, తదుపరి వైద్య సేవలపై సూచనలు అందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం నిర్వహణలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్.ఎస్. రావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప సరిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొని ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. వైద్య బృందాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎన్.ఎస్. రావు మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కూడా తమ బాధ్యతగా భావిస్తున్నాం. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు.ఈ శిబిరాన్ని సందర్శించిన స్థానికులు, తల్లిదండ్రులు భవ్య టాలెంట్ స్కూల్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై లాఠీచార్జీని తీవ్రంగా ఖండించిన విద్యార్థి సంఘాలు

-ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నైతిక బాధ్యత వహించి మోడీ రాజీనామా చెయ్యాలి

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 24:(తెలంగాణ పత్రిక):-




మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ, ఏఎస్ఎఫ్ఐ ఏ ఎస్ ఎఫ్ ఐ ఏ ఎఫ్ ఏఐఎఫ్బి, ఏఐఎఫ్డిఎస్, సంఘాల ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై జరిగిన పోలీసు దమనకాండ, ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నిరసనగా మిర్యాలగూడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు రాము ఆరిఫ్ కాశి సైదా నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల పాటు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ద్వారా వారి శ్రమ, ఆశలు, భవిష్యత్తుతో చెలగాటమాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కుంభకోణం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి, పరీక్షల నిర్వహణలో నెలకొన్న అవినీతికి నిదర్శనమని అన్నారు. నీట్ పేపర్ లీక్‌కు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, ఈ కుంభకోణంపై సమాధానం చెప్పకుండా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశంలో వరుసగా పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్‌పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించిన "చలో పార్లమెంట్" కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు యువజన సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, న్యాయం కోరుతున్న విద్యార్థులపై లాఠీలు ఎక్కుపెట్టడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. నిరుద్యోగం, విద్యా రంగ సంక్షోభం, పెరుగుతున్న ఫీజులు, పరీక్షల అక్రమాలపై సమాధానం చెప్పలేని బీజేపీ ప్రభుత్వం పోలీసు దమనకాండతో యువత గొంతును నొక్కివేయాలని చూస్తోందని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యోగాలు, పారదర్శక పరీక్షా వ్యవస్థ, విద్యా హక్కుల కోసం పోరాడుతుంటే వారిని శత్రువుల్లా చూడటం సిగ్గుచేటని అన్నారు. నీట్ పేపర్ లీక్, పోటీ పరీక్షల అక్రమాలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థ కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. అదే విధంగా ప్రజల సమస్యలపై శాంతియుతంగా ఉద్యమిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతూ యువత భవిష్యత్తును చీకటిలోకి నెడుతూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నీట్ పేపర్ లీక్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులపై లాఠీచార్జీకి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని, బాధిత విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జగన్ ప్రసన్న లోహి ఝాన్సీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు యశ్వంత్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజయ్ యశ్వంత్ కిరణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు శివ బన్నీ రవి హనుమత్ సతీష్ మనోహర్ మణి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యా సంస్థల బందు సంపూర్ణం







-రాజీనామా కోరితే లాఠీచార్జీనా..?
-పిడిఎస్యు గూడూరు మండల అధ్యక్షుడు ఈడంపాక యోగేశ్వర్

గూడూరు మండల ప్రతినిధి:- జులై 24 (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ.. శుక్రవారం రోజున ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, రాష్ట్రవ్యాప్తం గా చేపట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో భాగంగా, గూడూరు మండలలోని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీ, స్థానిక గురుకులాలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల హైస్కూల్, గిరిజన బాలుర పాఠశాల, మట్టేవాడలోని ఆశ్రమ పాఠశాలలను, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బంద్ పాటించారు. ఈ సందర్భం గా పిడిఎస్యు మండల అధ్యక్షుడు ఇడంపాక యోగేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ... నీట్ పేపర్ లికేజీ పై ఢిల్లీ నగరంలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిపోయి, పోలీసు బలగాలతో అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం అని అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో రాజ్యాంగాన్ని చేతబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంతో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య దేశానికి తగిన చర్య కాదని అన్నారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలతో సమాధానం చెప్పాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని, అలాంటి తీవ్రమైన వ్యవహారంలో బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు. నైతిక బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థలపై చూపుతున్న శ్రద్ధను విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై చూపడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాసే విధంగా వ్యవహరించడం అత్యంత ప్రమాదకర ధోరణి అని పేర్కొన్నారు. ప్రజల గొంతును అణచి వేయడానికి పోలీసు బలాన్ని ఉపయోగించడం సరైన విధానం కాదని అన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో సమీర్, సంపంగి చరణ్, నవీన్, జస్వంత్, ప్రసాద్, లెనిన్, యూసిఫ్, దీపక్, చింటు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

-దళిత రత్న -- జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని దళిత రత్న, జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ పిలుపునిచ్చిన బంద్‌కు జాతీయ మాలమహానాడు సంపూర్ణ మద్దతు తెలిపిన సందర్భంగా తొర్రూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ సందర్భంగా చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల కష్టపడి, తల్లిదండ్రులు భారీగా ఖర్చు చేసి నీట్ పరీక్షలకు సిద్ధమవుతారని అన్నారు. అలాంటి కీలకమైన పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన, అనిశ్చితి నెలకొందని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై నిజానిజాలను వెలికితీసేందుకు సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి, ఈ కుట్రలో ప్రమేయం ఉన్న వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఢిల్లీలో తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అత్యంత దురదృష్టకరమని విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని కేంద్ర ప్రభుత్వం, వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయన్ను పదవి నుంచి బర్తరఫ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని చిట్టిమల్ల మహేష్ డిమాండ్ చేశారు. దేశ యువత భవిష్యత్తును కాపాడేందుకు పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## భూ రీ-సర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం - జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 25 తెలంగాణ పత్రిక




భూ రీ-సర్వే ను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ చేస్తున్నామని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో బేతుపల్లి భూ రీసర్వే ప్రక్రియను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని అన్నారు. గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మండల సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా బేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే వివరాలను కంప్యూటర్ లో చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని డిజిటల్ రికార్డుల్లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా ఎమ్మెల్యే రాగమయి కి వివరించారు. రోజుకు 10 బృందాలతో సూమరు 300 ఎకరాల భూ రీసర్వే చేస్తున్నామని, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. రీ-సర్వేలో ప్రతి దశను నిబంధనలకు లోబడి, పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నామని, సర్వే సమయంలో సేకరించిన ప్రతి వివరాన్ని భూ యజమానులు, రైతుల సమక్షంలో ధ్రువీకరించి, పంచనామ చేస్తున్నారని తెలిపారు. భూ హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రావడంతో పాటు వంద శాతం భూ వివాదాల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలు సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్

-నకిలీ పత్రాలతో అసలు యజమాని స్థానంలో మరొకరిని నిలబెట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించిన ముగ్గురు నిందితుల అరెస్ట్

కామారెడ్డి, జూలై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నకిలీ పత్రాలతో అసలు యజమాని స్థానంలో మరొకరిని నిలబెట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కామారెడ్డిడీఎస్పీ మధుసూదన్ తెలిపారు. తన కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీ, సర్వే నెం.210/1లో గల ప్లాట్ నెం.71 అసలు యజమాని ముక్తవరం వెంకటయ్య. అయితే రాజంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్ రెడ్డి తనపై ఉన్న అప్పులు తీర్చుకునేందుకు కుట్ర పన్నాడు. అందులో భాగంగా శ్రీనివాస్ రెడ్డి తన భార్య బండారి సునీతను కొనుగోలుదారుగా, తాడ్వాయి మండలం ఎండ్రియల్ గ్రామానికి చెందిన తన మామ సంగారెడ్డిని అసలు యజమాని వెంకటయ్యగా నటింపజేసి, నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించినట్లు డీఎస్పీ వివరించారు. అనంతరం ఆ భూమిని ఇతరులకు విక్రయించడంతో పాటు, ఆ తర్వాత పలువురి పేర్లపై వరుస రిజిస్ట్రేషన్లు జరిగినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ రెడ్డి నేరం అంగీకరించడంతో అతనితో పాటు బండారి సునీత, సంగారెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ఉపయోగించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. భూముల కొనుగోలు సమయంలో ప్రజలు యాజమాన్య హక్కులు, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలి అని వారు సూచించారు.



## వేడుకగా పల్లకి ఊరేగింపు



తానూర్:24జులై:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో విఠలేశ్వర ఆలయంలో ఆషాఢ మాసం ఉత్సాహాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం గ్రామంలో "గరుడ వాహనం" శోభయాత్రలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం ఉత్సవాల్లో భాగంగా ఐదు రోజులు పల్లకి సేవలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సచిన్ పాఠక్ తెలిపారు.

## పాఠశాలలను బంద్ చేయించిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంమాందాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్స్ నో శుక్రవారంబంద్ చేయించిన కాంగ్రెస్ నాయకులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా బంద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్,వార్డ్ సభ్యులు శివనూరి నర్సింలు,గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రొడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట రాజు రెడ్డి, శివ కుమార్, శ్యామ్ లాల్, అనిల్, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నిరసనలపై లాఠీచార్జ్ ఖండన



ఆత్మకూర్, జూలై 24: (తెలంగాణ పత్రిక):

నీట్ పరీక్ష పత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ ఆత్మకూర్‌లో ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, న్యాయవాది కలకోటి మహేందర్ మాట్లాడుతూ, నీట్ లీకేజీకి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి విద్యార్థులపై దాడులు చేయడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని, విద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి ప్రజాసంఘాలు అండగా ఉంటాయని, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీఐ నరేందర్ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు పలికిన శంషాబాద్ పోలీస్ సిబ్బంది.



శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కే నరేందర్ రెడ్డి చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు ఆయనకు శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బంది, నాయకులు, ఘనంగా వీడ్కోలు పలికారు. గతంలో వారు చేసిన సేవలను కొనియాడారు. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన హౌస్ ఇన్స్పెక్టర్ గా సురేష్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు.

## మర్కోడులో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఆళ్లపల్లి జులై 24 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలను మర్కోడులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేటీఆర్ గారి సేవలను కొనియాడుతూ, యువతకు ఆయన ఆదర్శప్రాయుడని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు పాయం నరసింహారావు వదిన రాము బాబు రాంబాబు సత్యం వెంకటేశ్వర్లు వెంకన్న శంకర్ బాబు వెంకటకృష్ణ ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన, విద్యార్థి విభాగ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

-యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలు-



గూడూరు మండల ప్రతినిధి:- జూలై 24. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయాలు గాయాలు అయిన ఘోర ఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోనికి వెళితే!, నర్సంపేట నుండి మహబూబాబాద్ వైపు ఎర్రమట్టి లోడుతో వెళ్తున్న లారీ, గూడూరు మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గూడూరు గ్రామ శివారులోని శివాలయం వీధి, ఎస్సీ కాలనీకి చెందిన విష్ణు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. మృతుడు విష్ణు గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్రంగా గాయాలైన మరో వ్యక్తి భాను అనే యువకుడిని మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని లారీ డ్రైవర్ ను అదుపులో తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## విధి నిర్వహణలో మృతిచెందిన హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత: ఎస్పీ శ్రీనివాసరావు



తెలంగాణ పత్రిక జూలై 24 (జిల్లా ప్రతినిధి):

విధి నిర్వహణలో మృతిచెందిన హోంగార్డుల కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎం. శివరాం, గుండెపోటుతో మృతిచెందిన టీ. మహేందర్ కుటుంబ సభ్యులను ఆయన స్వయంగా పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. హోంగార్డుల పిల్లల చదువులు మరియు ఉద్యోగ అవకాశాల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 24, తెలంగాణ పత్రిక

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి.. పూర్తి చేయాలని ఆదేశించారు. . అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు, మిగతా పనుల పురోగతిని రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో తుది దశ పనులను త్వరితగతిన చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్, పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం, ఇతర పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సందర్శనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# మొక్కలు నాటుదాం- ప్రభుత్వానికి మనవి చేద్దాం






-వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల వినూత్న నిరసన

తెలంగాణ పత్రిక జూలై 24 నాగార్జునసాగర్ టౌన్:

"రెండు నెలలుగా మా సమస్యలను వినిపించేందుకు అవకాశం లేదు. ఆత్మగౌరవంతో వాటిని పరిష్కరించుకునే ఆస్కారం కూడా లేదు" అంటూ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 185 వివిధ స్థాయిల ఆసుపత్రులు, 4,000 మంది సిబ్బందితో ప్రభుత్వ వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న వైద్య విధాన పరిషత్ (త్వరలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మారనున్న సంస్థ)లో కమిషనర్ పదవీ విరమణ చేసి రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడంతో ఆసుపత్రుల పనితీరుపై సరైన పర్యవేక్షణ కొరవడిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, మినిస్టీరియల్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ వ్యక్తిగత, సర్వీస్ పరమైన సమస్యలను పరిష్కరించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో వైద్య విధాన పరిషత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో "మొక్కలు నాటుదాం... మనవి చేద్దాం" పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం నాగార్జునసాగర్ లో కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ ఆవరణలోలో వైద్యులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటుతూ, "పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంత అవసరమో, మా సమస్యల పరిష్కారానికి రెగ్యులర్ కమిషనర్ నియామకం కూడా అంతే అవసరం" అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా తమ ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే రెగ్యులర్ కమిషనర్‌ను నియమించి, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ హరికృష్ణ, డాక్టర్లు రవి,కోటియా నాయక్, ఫిజియోథెరపీ డా:సోమశేఖర్, నర్సింగ్ సూపర్డెంట్ పాలిన, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వాడపల్లి శ్రీధర్, జూనియర్ ఎనలిస్ట్, ఫార్మర్స్ సూపర్వైజర్ శ్రీజ్యోతి, బ్రాంచ్ సెక్రటరీ రాములు,జెయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శ్రీదేవి, ప్రవీణ్ కుమార్,కిషోర్,యూనస్,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్ కి నిరసనగా నందికొండలో విద్యాసంస్థల బంద్

తెలంగాణ పత్రిక జూలై 24 నాగార్జునసాగర్ టౌన్:

దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనతో పాటు ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదేశాలపై నందికొండలో విద్యాసంస్థల బంద్‌ను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి యాజమాన్యాలను ఒప్పించి తరగతులను నిలిపివేయించారు. విద్యార్థులు, అధ్యాపకులు బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ విద్యాసంస్థలను మూసివేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను తక్షణమే రద్దు చేయాలని, పేపర్ లీకేజీకి పాల్పడిన ప్రధాన సూత్రధారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



కోరారు. అలాగే ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల కష్టాన్ని కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం నీరుగార్చిందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే సహించబోమని హెచ్చరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత





**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

తెలంగాణ పత్రిక జూలై 24 యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ఆలేరు నియోజకవర్గస్థాయి బి ఎల్ ఏ తో ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్లో 100% ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్ఏ లకు నగదు ప్రోత్సాహకం తోపాటు ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఓటు హక్కుకు అర్హులైన ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, పార్టీ శ్రేణులపై ఉందని స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బిఎల్ ఓలకు క్షేత్రస్థాయిలో ఫారాలు నింపించడం, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను అభినందించారు. ఎన్నికల సమయంలో ఎలా జట్టుకట్టి పనిచేస్తారో అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే 98.5 శాతం ఎన్యూమరేషన్ పూర్తవడం సంతోషకరమని, త్వరలోనే అది 99 శాతానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గంలో 93 శాతం, నల్గొండలో 85 శాతం మేర ఓటరు నమోదు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. నల్గొండ వంటి పట్టణ ప్రాంతాల్లో బయట ప్రాంతాల్లో నివసించే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, బీఎల్ఏలు, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున బీఎల్ఓలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కును కల్పించే అత్యంత విలువైన ప్రజాస్వామ్య ఆయుధమని అన్నారు. ఓటు హక్కు ఉంటేనే వ్యక్తికి గౌరవంతో పాటు తన అభిప్రాయాన్ని నిర్భయంగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా వారం రోజుల సమయం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు మరింత కృషి చేసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని అన్నారు. బయట ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఓటు హక్కు లేని ప్రజలకు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కు ఉండదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి ఓటు హక్కుకే ఉందన్నారు. ఎన్నికలు తర్వాతి విషయం అయినప్పటికీ, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రస్తుతం మన ముందున్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో, పారదర్శకంగా ఉండేందుకు చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసి ఆదర్శంగా నిలిచిన బీఎల్ఏలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి కృషికి గుర్తింపుగా నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్లో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా నాగార్జునసాగర్ లో రాస్తారోకో



తెలంగాణ పత్రిక జూలై 24 నాగార్జునసాగర్ టౌన్ :

రాష్ట్ర పీసీసీ పిలుపు మేరకు, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశాలనుసారంగా పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీలో అక్రమ అరెస్టుకు నిరసనగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హిల్ కాలనీ ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద హైదరాబాద్--మాచర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేపట్టిన రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 12 ఏళ్ల మోదీ పాలనలో అనేకసార్లు పేపర్ లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని, దీంతో సామాన్య,పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆరోపించారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ,హోంమంత్రి అమిత్ షా,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, విద్యార్థి సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌ను తనిఖీ

-అదనపు కలెక్టర్ భాస్కర్ రావు-





తెలంగాణ పత్రిక జూలై 24 భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని ఎస్సీ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌ను స్థానిక అదనపు కలెక్టర్ భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హాస్టల్‌లోని విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్‌లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకుని, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ వంటశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశించారు.హాస్టల్ పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు చేరుతున్నట్లు పాఠశాల సిబ్బంది అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యోగ రక్షణ కల్పించండి....

**డిప్యూటీ సీఎం కు వినతి పత్రం అందజేసిన అటవీ ఉద్యోగులు**

తెలంగాణ పత్రిక జూలై 24, అశ్వాపురం :

అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పటిష్టమైన భద్రతను కల్పించాలని కోరుతూ శుక్రవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు అటవీ శాఖ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. మణుగూరులో అభివృద్ధి పనులు ప్రారంభానికి వచ్చిన ఆయనను కలిసిన ఉద్యోగులు దట్టమైన అటవీ ప్రాంతంలో విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులపై వలస గిరిజనులు దాడులకు పాల్పడుతున్నారని ఆయనకు వివరించారు. రిజర్వ్ ఫారెస్ట్ లో నిరాయుదంగా వనరక్షణ బాధ్యతలు చేపడుతున్న అట్టివిశాఖ సిబ్బందిపై పోడు పేరుతో భూముల ఆక్రమణకు పాల్పడుతున్న వారిని కట్టడి చేస్తున్న క్రమంలో మూకుమ్మడిగా తమపై దాడులకు పాల్పడుతుండటం ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయని వారు గోడు వెళ్ళవచ్చుకున్నారు. ఇటీవల మనుబోతుల గూడెం, వేములూరు గ్రామాల సమీపంలోని అటవీ భూములలో ప్లాంటేషన్ నిర్వహించేందుకు వెళ్లిన తమపై వలస గిరిజనులు అడ్డుకున్నారని పరస్పరం జరిగిన వివాదంలో తమ మహిళా ఉద్యోగులకు కూడా గాయాలయ్యాయి అన్నారు. ఈ ఘటనలో ఆ ప్రాంత బీట్ అధికారి పూనెం సంపత్ ను ఫారెస్ట్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో పాటు మరికొందరికి నోటీసులు ఇవ్వడం తమను తీవ్రంగా కలిసివేసిందన్నారు. సస్పెన్షన్ చేసిన సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విన్నవించుకున్నారు. అదేవిధంగా తమ సమస్యలపై దృష్టి సారించి అటవీ సంరక్షణను చేపడుతున్న ఉద్యోగుల విధినిర్వాహనకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు చేపట్టి తమకు రక్షణ కల్పించాలని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో అటవీ శాఖ ఉద్యోగులు పద్దం ఎర్రయ్య, బాబురావు, శశిరేఖ, శాంతి ఉన్నారు.

# "ఆపరేషన్ ముస్కాన్" కన్వర్జెన్స్ సమావేశం




తెలంగాణ పత్రిక జూలై 24 యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భువనగిరిలోని ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ కన్వర్జెన్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆపరేషన్ ముస్కాన్‌ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, తప్పిపోయిన మరియు సంరక్షణ అవసరమైన చిన్నారులను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, అలాగే సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ సీఐ హనుమంత్ నాయక్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జయశ్రీ, సీడబ్ల్యూసీ సభ్యులు దశరథ, ఎన్జీవో ప్రతినిధి సోమ నర్సయ్య, భరోసా ఎస్ఐ సంధ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తప్పిపోయిన పిల్లల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి, ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి సహకరించాలని కోరారు.

# ఢిల్లీ నిరసనలకు పాకిస్తాన్ భారీ కుట్ర.. భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు..!

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను ఆసరాగా చేసుకుని, దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్తాన్ కేంద్రంగా జరుగుతున్న ఒక పెద్ద కుట్రను ఢిల్లీ పోలీసులు బహిర్గతం చేశారు. ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ ఆధారిత సోషల్ మీడియా హ్యాండిల్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయని ఢిల్లీ పోలీసులు హెచ్చరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను ఆసరాగా చేసుకుని, దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్తాన్ కేంద్రంగా జరుగుతున్న ఒక పెద్ద కుట్రను ఢిల్లీ పోలీసులు బహిర్గతం చేశారు. ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ ఆధారిత సోషల్ మీడియా హ్యాండిల్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయని ఢిల్లీ పోలీసులు హెచ్చరించారు. జంతర్ మంతర్ వద్ద 'కాక్రూచ్ జనతా పార్టీ ' చేపట్టిన నిరసనల నేపథ్యంలో దేశంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న 480కి పైగా పాకిస్తానీ సోషల్ మీడియా ఖాతాలను గుర్తించినట్లు ఢిల్లీ పోలీసులు గురువారం (జూలై 23) అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారి సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేశారు.. "వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వదంతులు, మార్ఫింగ్ చేసిన వీడియోలు, నకిలీ పోస్టులను ప్రచారం చేస్తున్న 480కి పైగా పాక్ ఖాతాలను గుర్తించాము. 'ఆపరేషన్ సింధూర్' ప్రారంభం నుండి కూడా ఈ ఖాతాలే చురుకుగా ఉంటూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయి. మేము వెంటనే చర్యలు చేపట్టి ఆ ఖాతాలను బ్లాక్ చేయిస్తున్నాము" అని వెల్లడించారువిద్యార్థులకు, ప్రజలకు పోలీసుల కీలక విజ్ఞప్తి ధృవీకరించని, తప్పుదోవ పట్టించే కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో ప్రచారం చేయడం ద్వారా విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టడమే ఈ పాకిస్తాన్ ఖాతాల ప్రధాన లక్ష్యమని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. నకిలీ పోస్టులు, ఎడిట్ చేసిన వీడియోలు, అనామక హ్యాండిల్స్ నుండి వచ్చే సమాచారాన్ని చూసి విద్యార్థులు రెచ్చగొట్టబడవద్దని పోలీసులు కోరారు. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్‌ను ఫార్వార్డ్ లేదా షేర్ చేసే ముందు ప్రామాణికతను, వాస్తవాలను సరిచూసుకోవాలని సూచించారు. సంఘ విద్రోహ శక్తుల చేతిలో కీలుబొమ్మలుగా మారవద్దని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. శాంతియుత నిరసనలకు ప్రాధాన్యం ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలిపే హక్కు పౌరులకు ఉందని, ఢిల్లీ పోలీసులు ఆ హక్కును ఎల్లప్పుడూ గౌరవిస్తారని సదరు అధికారి స్పష్టం చేశారు. అయితే, నిరసనల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే యత్నాలను సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రశాంతతను పాటిస్తూ, శాంతిని కాపాడటంలో చట్ట అమలు సంస్థలకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఢిల్లీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరంపై సమీక్ష.. నిపుణుల నివేదికలతోనే నిర్ణయం: మంత్రి ఉత్తమ్



కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం భవిష్యత్ నిర్వహణపై కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖతో పాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) నుంచి సాంకేతిక మార్గదర్శకాలు కోరాలని అధికారులను ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (జఔజ), జియోఫిజికల్ రిపోర్ట్ , కావిటీస్ (ఝుజఊఅవం) నివేదికలను కేంద్రానికి పంపాలని సూచించారు. అన్ని నిర్ణయాలు అధికారిక రికార్డుల్లోనే ఉండేలా వెంటనే రెసిడెంట్ కమిషనర్ ద్వారా కేంద్రానికి లేఖ పంపాలని ఆదేశించారు.ఠఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఫ్రీ-ఫ్లో మోడ్‌లో కొనసాగిస్తున్నామని అధికారులు వివరించారు. అన్నారం బ్యారేజీ ఫౌండేషన్‌లో కూడా కావిటీస్ గుర్తించబడటంతో ప్రస్తుతం అక్కడ నీటి నిల్వ సురక్షితం కాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. మేడిగడ్డ పునరుద్ధరణ కాన్సెప్ట్ డిజైన్ ఆగస్టు చివరి నాటికి, వ్యయ అంచనాలు సెప్టెంబర్ మధ్య నాటికి సిద్ధమవుతాయని తెలిపారు. అన్నారం, సుందిళ్లపై అదనపు సాంకేతిక విశ్లేషణలు రెండు వారాల్లో పూర్తిచేసి టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీకి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని సందర్శించిన

# కేంద్ర ఎన్ ఆర్ ఎల్ ఎం బృందం

తెలంగాణ పత్రిక జూలై 24 భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా సంఘాల బలోపేతం, మహిళా సాధికారత మరియు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని కేంద్ర బృందం సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి కేంద్ర బృందం సభ్యులకు భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలింపజేసి, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ పనులు, భవనంలో ఏర్పాటు చేయనున్న వివిధ సౌకర్యాలు మరియు జిల్లా మహిళా సమాఖ్య కార్యకలాపాలకు ఈ భవనం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే, నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలు మరియు నాణ్యతతో పూర్తి చేసే విధంగా తీసుకుంటున్న చర్యలను కూడా కేంద్ర బృందానికి వివరించారు. కేంద్ర బృందం సభ్యులు భవన నిర్మాణ పనులను పరిశీలించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు అనుకూలంగా భవనాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రాధాన్యతను సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ, సమావేశాలు, సామర్థ్యాభివృద్ధి




కార్యక్రమాలు మరియు ఇతర మహిళా సాధికారత కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా మహిళా సమాఖ్య భవనం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్శనలో రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ నవీన్ , నేషనల్ రిసోర్స్ పర్సన్ గిరీష్ ప్రధాన్ , మిషన్ మేనేజర్ మహ్మద్ హసన్ , అడిషనల్ డి ఆర్. డి ఓ జంగారెడ్డి డీపీఎంలు స్వర్ణలత , కరుణాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధిలో ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలి

**-అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి**

**-వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సమీక్ష**

తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి :

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ,మున్సిపల్,ఆర్ అండ్ బీ,ఎన్పీడీసీఎల్,పశు సంవర్ధక శాఖ,రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ,అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి.పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు,మిగతా పనుల పురోగతిని రెవెన్యూ,పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి,సుందరీకరణ



పనుల్లో తుది దశ పనులను త్వరితగతిన చేయాలని సూచించారు.టాయిలెట్ల నిర్మాణం,నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్,పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు.బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.రహదారి నిర్మాణం,ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం,ఇతర పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సందర్శనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి,ఆర్ అండ్ బీ ఈఈ నరసింహా చారి,పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత,పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,ఆలయ ఈఈ రాజేష్,నీటి పారుదల ఈఈ దయాకర్,మున్సిపల్ కమిషనర్ లోకేష్,ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కేవలం 16 గంటల్లో బీభత్సం సృష్టించిన వాన..

వాపిలో పార్కింగ్‌లో ఉన్న కార్లు నీటిలో మునిగిపోయిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేయగా, వేలాది మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు..వల్సాద్, జులై 24: గుజరాత్‌లో కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర విధ్వంసం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ గుజరాత్‌లోని వల్సాద్ జిల్లా అత్యంత ప్రభావిత ప్రాంతంగా మారింది. జిల్లాలోని ఉంబర్‌గాం ప్రాంతంలో గురువారం ఉదయం వరకు కేవలం 16 గంటల్లోనే 1100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడంతో వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. వల్సాద్ జిల్లాలోని వాపి ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా పార్కింగ్ ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. బహుళ అంతస్తుల భవనం పార్కింగ్‌లో నిలిపిన కార్లు దాదాపు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి.

ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ వీడియోలో పార్కింగ్ ప్రాంతంలో నీటి మట్టం కార్ల కిటికీల వరకు చేరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. భవనం చుట్టుపక్కల ప్రాంతాలు కూడా పూర్తిగా నీటితో నిండిపోయాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ కేంద్రం (ూజఉూజ) వివరాల ప్రకారం, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వల్సాద్ జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. ఉంబర్‌గాం మాత్రమే కాకుండా జిల్లాలోని పలు తాలూకాల్లో కూడా 600 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల కారణంగా ఔరంగా, పార్, దమన్ గంగా నదులు ప్రమాదకర స్థాయికి చేరుకుని పొంగిపొర్లుతున్నాయి. దీంతో వల్సాద్ జిల్లాలోని అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరద పరిస్థితుల నేపథ్యంలో అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. వల్సాద్‌తో పాటు సూరత్ నగరంలోని లోతట్టు ప్రాంతాల నుంచి 2,200 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైన చోట సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందిస్తున్నారు. భారత వాతావరణ శాఖ (×వీణ) దక్షిణ గుజరాత్‌లోని వల్సాద్, నవ్‌సారీ, డాంగ్స్, సూరత్, తాపీ జిల్లాలకు గురువారం, శుక్రవారం రోజుల కోసం రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన ఐఎండీ, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది.సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. సహాయక, పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు పలువురు మంత్రులను వరద ప్రభావిత జిల్లాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక యంత్రాంగం, విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143